# ఊరూరా.. 'ఏక్ తారీఖ్ - ఏక్ గంటా - ఏక్ సాథ్'

- సీఎం కేసీఆర్ చిత్రపటాలు, కటౌట్లకు రాఖీలు కట్టిన మహిళలు
- వివిధ రంగాల్లో రాణిస్తున్న పలువురు మహిళలకు సన్మానం



ఎల్లారెడ్డిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రతిజ్ఞ చేస్తున్న బల్దియా, మెప్మా సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు

నమస్తే తెలంగాణ యంత్రాంగం, అక్టోబర్ 1: 'ఏక్ తారీఖ్ – ఏక్ గంటా – ఏక్ సాథ్' కార్యక్రమాన్ని ఆదివారం జిల్లావ్యాప్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రమదాన కార్యక్రమాలు చేపట్టారు. పరిసరాలను శుభ్రం చేశారు. స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దుకోవడం అందరి బాధ్యత అని ప్రజా ప్రతినిధులు, అధికారులు సూచించారు. ఈ సందర్భంగా స్వచ్ఛత ప్రతిజ్ఞను చేశారు.

జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం, ప్రభుత్వ పాఠశాలలతోపాటు 49, 27వ వార్డుల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ హాజరై శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ బాధ్యతగా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ దేవేందర్, అధికారులు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

బాన్సువాడ మండలంలోని కొయ్యగుట్ట, బోర్లం గురుకుల పాఠశాలలో విద్యార్థులతో కలిసి ఎంపీపీ దొడ్ల నీరజారెడ్డి శ్రమదానం చేశారు. జడ్పీటీసీ పద్మ, ఏఎంసీ చైర్మన్ నర్సింహులు, బుడ్మి సొసైటీ అధ్యక్షుడు గంగుల గంగారాం, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు నారాయణరెడ్డి, సర్పంచులు సుభాష్, సరళ, రాజమణి, శ్రావణ్, వెంకటరమణారావు తదితరులు పాల్గొన్నారు.

బాన్సువాడ బాలికల గురుకులంలో నిర్వహించి కార్యక్రమంలో జడ్పీ సీఈవో సాయాగౌడ్, ఎంపీపీ నీరజా వెంకట్‌రాం రెడ్డి శ్రమదానం చేశారు. ప్రిన్సిపాల్ శోభారాణి, విద్యార్థినులు పాల్గొన్నారు.

నస్రుల్లాబాద్ మండలంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ పాల్త్య విఠల్, సర్పంచ్ అంజయ్య, ఎంపీటీసీ కుమ్మరి నారాయణ, సేవా సంఘ్ ఫ్రెండ్స్ యూత్ సభ్యుడు సునీల్ రాథోడ్, పాల్వంచ మండలం భవానీపేటలో ఎంపీడీవో బాలకృష్ణ, సర్పంచ్ మద్దెల రాజు, ఉపసర్పంచ్ రమేశ్‌గౌడ్, ఏపీఎం శ్రీనివాస్, ఏపీవో సాయిబాబా, బీబీపేట్ మండలం మాందాపూర్ గ్రామంలో ఎంపీడీవో పూర్ణచంద్రోదయకుమార్, సర్పంచ్ రేవతీ శ్రీనివాస్, ఉపసర్పంచ్ బాపురెడ్డి, ఎంపీటీసీ లక్ష్మారెడ్డి, గ్రామస్తులతో కలసి శ్రమదానం చేశారు. జీపీ కార్యదర్శి నవీన్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

దోమకొండలో ఎంపీపీ శారద, జడ్పీటీసీ తిర్మల్‌గౌడ్ ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేశారు. అనంతరం శ్రమదానం చేశారు. సర్పంచ్ నల్లపు అంజలి, ఎంపీటీసీ సభ్యులు రమేశ్, సదానంద, శంకర్, సీడీసీ చైర్మన్ ఐరేని నర్సయ్య, ఈవో సౌజన్య, ఏపీఎం రాజు, డ్వాక్రాసంఘాల మహిళలు పాల్గొన్నారు.

డోంగ్లీలోని పలు వీధులను శుభ్రం చేశారు. పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని సర్పంచ్ మాధవీ పాటిల్ అన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రుక్మిణీబాయి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు దీన్‌దయాళ్ పాటిల్, వార్డు మెంబర్లు, పంచాయతీ కార్యదర్శి ఆశిష్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి పట్టణంలో మున్సిపల్, మెప్మా సిబ్బంది బల్దియా చైర్మన్ కుడుముల సత్యనారాయణ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం నుంచి భారీ ర్యాలీ తీశారు. పరిసరాల శుభ్రతపై నినాదాలు చేస్తూ అంబేద్కర్ చౌరస్తా వరకు చేరుకున్నారు. అక్కడ మున్సిపల్ మేనేజర్ వాసంతి పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పించారు. ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా నుంచి రోడ్లను శుభ్రం చేశారు. కార్యక్రమంలో బల్దియా కమిషనర్ జగ్జీవన్, నాయకులు శ్రావణ్‌కుమార్, మంచిర్యాల విద్యాసాగర్, అల్లం శ్రీను, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొడప్‌గల్ జడ్పీహెచ్‌ఎస్, ఎస్సీ బాలుర వసతి గృహంలో శ్రమదానం నిర్వహించారు. ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ హన్మంత్ రెడ్డి, ఎంపీవో సూర్యకాంత్, కెనరా బ్యాంక్ మేనేజర్ శ్రావణ్, అసిస్టెంట్ మేనేజర్ ఆయుష్ పటేల్, మురళీధర్, ఫీల్డ్ ఆఫీసర్ ప్రశాంత్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గాంధారితోపాటు అన్ని గ్రామాల్లో సర్పంచులు, అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి గ్రామస్తులు శ్రమదానం చేశారు. మండల కేంద్రంలో నిర్వహించిన శ్రమదానంలో సర్పంచ్ మమ్మాయి సంజీవ్, జడ్పీటీసీ శంకర్‌నాయక్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సతీశ్, ఎంపీవో రాజ్‌కిరణ్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, ఉప సర్పంచ్ రమేశ్, మండల కో–ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ముస్తఫా, వీడీసీ చైర్మన్ నాగ్లూర్ మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.


తాడ్వాయిలో రోడ్డును శుభ్రం చేస్తున్న ప్రజా ప్రతినిధులు

రామారెడ్డిలోని ఓపెన్ జిమ్, బస్టాండ్ ప్రాంతాలను ఐకేపీ సిబ్బంది, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ప్రజా ప్రతినిధులు శుభ్రం చేశారు. అనంతరం పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేశారు. రామారెడ్డి సర్పంచ్ సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

తాడ్వాయిలోని మండల పరిషత్, హైస్కూల్, పోలీస్‌స్టేషన్, పాత బస్టాండ్ ఆవరణను ప్రజా ప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు కలిసి శుభ్రం చేశారు. ఎంపీడీవో రాజ్‌వీర్, వైస్‌ఎంపీపీ నర్సింహులు, ఎస్సై ఆంజనేయులు, తాడ్వాయి సర్పంచ్ సంజీవులు, ఎంపీవో హప్సిబా, ఏపీఎం రవీందర్ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో శ్రమదాన కార్యక్రమాలు కొనసాగాయి.

పిట్లం, కంబాపూర్, రాంపూర్ గ్రామాల్లో సర్పంచులు విజయలక్ష్మి, కవిత, నారాయణరెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

లింగంపేట కస్తూర్బా పాఠశాల, రామాలయం ఆవరణలో శ్రమదానంలో సర్పంచ్ బొల్లు లావణ్య, పంచాయతీ కార్యదర్శి శ్రావణ్‌కుమార్, ఉపసర్పంచ్ కౌడ రవి, వార్డు మెంబర్ లక్ష్మి, గ్రామపంచాయతీ సిబ్బంది బట్టు సాయిలు, నాగరాజు, సునీల్, శంకర్, అశోక్, మమత తదితరులు పాల్గొన్నారు.


కామారెడ్డిలో శ్రమదానం చేస్తున్న కలెక్టర్ జితేశ్ వీ పాటిల్


తాడ్కోల్‌లో రోడ్డు ఊడుస్తున్న సర్పంచ్ రాజమణి, నాయకులు


నస్రుల్లాబాద్ మండలం హాజీపూర్‌లో నాయకులు..


భవానీపేటలో అవగాహన కల్పిస్తున్న మాచారెడ్డి ఎంపీడీవో బాలకృష్ణ


బాన్సువాడ గురుకుల పాఠశాలలో జడ్పీ సీఈవో సాయాగౌడ్..


రామారెడ్డిలో ప్రతిజ్ఞ చేస్తున్నగ్రామస్తులు


పిట్లంలో రోడ్డు శుభ్ర చేస్తున్న సర్పంచ్ విజయలక్ష్మి తదితరులు


గాంధారిలో ప్రజా ప్రతినిధులు..


లింగంపేట కస్తూర్బా పాఠశాలలో..

# తపాలా శాఖ ఆధ్వర్యంలో స్కాలర్‌షిప్ పరీక్షలు

మద్నూర్, అక్టోబర్ 1: దీన్‌దయాళ్ స్పర్శ్ యోజన ద్వారా తపాలా శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందించేందుకు ప్రతి సంవత్సరం పరీక్షలను నిర్వహిస్తున్నట్లు తపాలా అధికారి వేణు తెలిపారు. మండలకేంద్రంలోని కార్మెల్ హైస్కూల్‌లో ఆదివారం పరీక్షలు నిర్వహించారు. పరీక్షలకు ఆరు నుంచి పదో తరగతి వరకు పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు హాజరయ్యారు. ప్రతిభ చూపిన పది మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.ఆరు వేల చొప్పున నగదు అందజేయనున్నట్లు తెలిపారు.


మద్నూర్‌లో పరీక్ష రాస్తున్న విద్యార్థులు

### మిలాద్-ఉన్-నబీ సందర్భంగా వ్యాసరచన..

ఎల్లారెడ్డి రూరల్, అక్టోబర్ 1: జామియా నిజామియా యూనివర్సిటీ పూర్వ విద్యార్థులు, ఎల్లారెడ్డి ముస్లిం మత పెద్దల ఆధ్వర్యంలో ఆదివారం ఎల్లారెడ్డి పట్టణంలోని మైనార్టీ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం వ్యాసనచన పోటీలను నిర్వహించారు. వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన 200మంది విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలకు మైనారిటీ ఫంక్షన్ హాల్‌లో సోమవారం నిర్వహించే కార్యక్రమంలో బహుమతులను అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో పీఈటీ అతీఖుల్లా, సఖావత్ అలీ, మౌలానా షఫీ నిజామీ, మౌలానా ఖలీలుల్లా ఖాద్రీ, ఇమ్రాన్, అబ్దుల్ రజాక్, పర్వేజ్ తదితరులు పాల్గొన్నారు.

# గృహలక్ష్మి పథకంతో నిరుపేదలకు సొంతిండ్లు


గృహలక్ష్మి మంజూరు పత్రాలను అందజేస్తున్న నాయకులు, ప్రజా ప్రతినిధులు

పిట్లం, అక్టోబర్ 1: సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకంతో నిరుపేదల సొంతింటి కల నెరవేరుతున్నదని బీఆర్‌ఎస్ నాయకుడు విజయ్ అన్నారు. తిమ్మానగర్ గ్రామంలో 12 మందికి మంజూరైన గృహలక్ష్మి ప్రొసీడింగ్ పత్రాలను ఆయన ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదల సొంతింటి కల నెరవేరుస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు దేవేందర్‌రెడ్డి, సర్పంచ్ అనిత, డీసీసీబీ డైరెక్టర్ సాయిరెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు శ్రీకర్‌రెడ్డి, పండరి తదితరులు పాల్గొన్నారు.